# జిలానందలహరి

జిలానందానికి ఉదయం నిద్రలేచినప్పటి నుండీ ఏమీ తోచడంలేదు. ఒళ్ళంతా మంటలు, బుర్రంతా అలజడిగా ఉంది. నాలిక యమా జిలగా ఉంది. నోరంతా అదోలా ఉంది. చేతులు పదే పదే రుద్దుకున్నాడు. 'లైలా' తుఫాన్ ధాటికి అల్లల్లాడుతున్న సముద్ర తీరంలా ఉంది జిలానందం పరిస్థితి.

ఇలా అఘోరించడంకంటే అలా బండిలో తిరిగి, కాస్త విషయసేకరణ చేయడం మేలు అనిపించింది జిలానందానికి. వెంటనే బండితీసి అట్లా బయటకు వెళ్ళాడు. దార్లో బాపూజీ పార్కు దగ్గర ఆపి చుట్టూ పరికించాడు. అలా చూస్తుండగానే ఓ అద్భుత దృశ్యం జిలానందం కంటబడింది. మైమరచి, తన్మయత్వంగా చూస్తుండిపోయాడంతే. సదరు దృశ్యమేమనగా...

ఎలకల గిలకశ్రీ, పిల్లి పూర్ణ ఇద్దరూ దూరంగా, పార్కులో ఒక చెట్టు కింద కూర్చుని కళ్ళలో కళ్ళుపెట్టి చూస్కుంటున్నారు. కాస్సేపు చెవులు కొరుక్కుంటున్నారు. ఇంకాస్సేపు పెద్దగా నవ్వేసుకుంటున్నారు.

ఎలకల గిలకశ్రీ నాన్న ఎలకల ఎల్లయ్యకు, పిల్లి పూర్ణ నాన్న పిల్లి పిచ్చయ్యకు బొత్తిగా పడదు. ఆ వైరం వాళ్ళ ఇంటి పేర్లలోనే ఉంది మరి...!! ఇద్దరూ ఆమధ్య ఆదెమ్మ సత్రం దగ్గర చెడ్డీలు ఊడిపోయేలా తన్నుకొని, ఆపైన చొక్కాలు కూడా చింపేసుకున్నారు.

''ఇప్పుడీ వైనం తెలిసిందనుకో, నా సామిరంగా! ఇద్దరి కొంపల్లో సీన్లు అదిరిపోతాయి. జన్మతరించింది'' అనుకున్నాడు జిలానందం. ఒళ్ళంతా హుషారెక్కింది. జిలలు మంటలు మటుమాయమైపోయాయి. బండి స్టార్ట్ చేసి దూసుకుపోయాడు ఆనందంగా...!!

దారిలో రైతు బజార్లో ఆగి, నిమ్మకాయలు కొన్నాడు. బాక్స్‌లో పెట్టాడు. బండి నేరుగా గిలకశ్రీ ఇంటికి పోనిచ్చాడు. గిలకశ్రీ వాళ్ళ అమ్మ చిలకమ్మ హాల్లో కూర్చుని జామకాయలు చాకుతో ముక్కలు చేస్తోంది.

జిలానందాన్ని చూడగానే ''రా, అన్నయ్యా రారా!!'' అంది. చింకి చేటంత ముఖం వేసుకుని ఆహ్వానించింది లోపలికి.

''చాలా రోజులైందే చిలకా! నిన్ను చూసి...!! ఇదిగో ఈ నిమ్మకాయలు నీకే! బజార్లో తెలిసినవాళ్ళు ఇస్తేను, నీకిచ్చిపోదామని వచ్చానే తల్లీ! అన్నట్టు, నీ సుపుత్రుడు ఏడీ...?'' అన్నాడు.

''కంప్యూటరు క్లాసులట. సెలవుల్లో కూడా ఏం చదువులో అన్నయ్యా! పిల్లాడు ఇంటిపట్టున ఉండటమే లేదు. ఇంకా రాలేదు...!!'' అంది చిలకమ్మ.

''నీ పిచ్చి దొంగలు తోలా! కంప్యూటరు క్లాసులయి పోయి చాలాసేపయింది గానీ...! మళ్ళీ బావతో అనేవు సుమా! నీ కుమార రత్నం, ఆ పిల్లి పూర్ణతో తెగ తిరుగుతున్నాడే అమ్మా!! మీ పిల్లాడు, ఆ వగలాడి కలిసి ఒకటే ఇక ఇకలు, పకపకలనుకో...!! నా కళ్ళారా చూశానే అమ్మడూ...!!'' అంటించాడు జిలానందం.

''అమ్మో, అమ్మో! ఒక్కగానొక్క పిల్లాడు. లక్షల ఆస్తికి వారసుడు. ఆ మాయదారి నెరజాణకు నా బిడ్డే దొరికాడా!! ఇంటికి వస్తాడు కదా, ఆ వెధవ అంతు తేలుస్తా...!!'' పళ్ళు పటపట కొరికింది చిలకమ్మ రౌద్రంగా.

జిలానందం కాసిని అవాకులు, చెవాకులు మాట్లాడి చిలకమ్మని శాంతపరిచి, జామకాయ ముక్కలు తిని, ఫ్రూట్ జ్యూస్ తాగి సంతోషంగా బయట కొచ్చాడు. ఇంటికి రాగానే ఓ పెగ్గు లాగించి, సెల్ అందు కున్నాడు. తనకిష్టమైన గర్ల్‌ఫ్రెండ్ వి.పికి ఫోన్ చేశాడు.

వంకాయల పావని ఫోన్ తీసింది. ''హలో!!'' అంది.

''డార్లింగ్ వి.పీ!! ఈరోజు తాజా వార్తలు ఏవిటంటే, ఏం. వింటున్నావా? మీ ఓల్డేజ్ హోమ్‌లో కొత్తగా సారకాయల సుబ్బారావ్ జాయినవుతున్నాడు. వాడుత్త లోఫర్. వాడితో ఛస్తే మాట్లాడకు. తెలిసిందా!! ఈరోజు ఎలకల చిలకమ్మకు గిలకగాడి గురించి చెప్పేశా...! తన్నుకు ఛస్తున్నారనుకో...!! ఈరోజు హోమ్‌లో మీల్స్ ఎలా ఉంది. బాగా లేకపోతే చెప్పు... నేను తెచ్చిపెడతా!! ఇహపోతే... నువ్వ డిగిన పుస్తకం 'సందులో సోది'

## జూటూరు కృష్ణవేణి

దొరికింది. రేపు పట్టు కొస్తా...!! నువ్వు రాసిన 'ఆవాల ఆవడలు' వంట 'గృహహింస' వీక్లీలో అచ్చయింది. అది దొరక్కపోతే, ఆరు వీధులు అడ్డగాడిదలా తిరిగి పట్టుకొచ్చా...!! మీ హోమ్ సెక్రెటరీ 'బూజు రాజు' గాడిని 'వదిలిత్తే కదుల్తా' సీరియల్ నుంచీ తరిమేశారట. ఇవీ ఈరోజు వార్తలు. అన్నట్టూ నీకు 'సతీ శునకం' సీరియల్‌కు టైమయిందిగా... జాగ్రత్తగా చూస్కో...!! ఇక ఉంటానేం...!!'' అంటూ సెల్ ఆపాడు.

పక్కింట్లో నుండి ధన్‌మని చప్పుళ్ళు, సన్నగా ఏడుపూ, పెద్దగా మాటలు వినిపించాయి జిలానందానికి. ఏవిటా అని కిటికీ తలుపు తీసి ఓరగా చూశాడు. పక్కింటి పాపారావు భార్య బేబీరాణితో గొడవపడుతున్నాడు. బాగా మందుమీదున్నట్టున్నాడు. తిట్లు తారాస్థాయిలో వినిపిస్తున్నాయి. జిలానందానికి ఆ గోల సంగీతంలా అనిపించింది. చెవుల్లో అమృతం పోసినట్లుగా ఆ తిట్లను ఆస్వాదిస్తూ, ఒళ్ళు పులకరిస్తుండగా నిద్రపోయాడు పరమానందంగా...!

జిలానందం పొద్దున్నే టీ షాపుకు వెళ్ళాడు. టీ తాగుతుండగా 'మంత్ర' పేపరు విలేఖరి మిత్ర, 'ఖజానా' సాహితీ సంస్థ తాలూకు భజన (భజనేశ్వరరావు), 'పితాజీ' ఫౌండేషన్ తాలూకు తాతాజీ, తాంత్రిక కవిత్వంరాసే 'ప్రేతశ్రీ' అందరూ కలిశారు.

''ఏమిటండీ, జిలానందంగారూ...! ఏమిటీ విశేషాలు...??'' కదిలించాడు మిత్ర.

''ఆఁ ఏవుంటాయ్...? మొన్నామధ్య మన టౌన్ హాల్‌లో 'నులకరాళ్ళు' పుస్తకావిష్కరణకు యాంకరుగా

56

## తమలపాకు

సున్నం, వక్కలతో
కలిసి అధరాల్ని
రంగు పండించి
రసరమ్య రాజ్యాలకు
ప్రేరకం

## కళ్ళద్దాలు

జీవజాతులకు
లేని దృష్టి బాధలు
మనిషి
అతికించుకొన్న
మరోకళ్ళు

## న్యూస్‌పేపర్

ప్రపంచాన్ని
ముంగిట
తెచ్చే నేస్తం

## చేప

నీళ్ళలో ఉంటే
బతికేది
జనం కంట పడితే
చచ్చేది

## ప్రైవేట్ స్కూల్ విద్యార్థి

చదువులు 'కొన'లేక
చతికలపడే
తల్లిదండ్రుల పెట్టుబడి,
పెట్టిన వారి ఆశలదీపం

## పిల్లలు

తల్లిదండ్రుల
ఆశాదీపాలు
దేవుడిచ్చిన
రాలు

ఎ.బాబూరావు

వచ్చిన నవ్యశ్రీని మొగుడు వొదిలేశాడట. ప్రోగ్రామ్ అయ్యాక హైదరాబాదు రైటరు హయగ్రీవంతో బండిలో చెక్కేసింది'' అన్నాడు జిలానందం.

''నిజంగా...!!'' అన్నారు మిగతా శ్రోతలు నోళ్ళు తెరిచి...!!

''ఔనర్రా! ప్రేయరు సాంగు పాడిందే పవిత్ర ఆ పిల్లకీ, ఫలానా పేపరు వాడికీ లింకుందిట...!!''

''ఏవిటో, ఆడాళ్ళు రాన్రానూ బొత్తిగా చెడిపోతు న్నారండీ...!!'' మొత్తుకున్నాడు చీమల చిదానందం. ఈయనగారి మూడో భార్య పక్కింటి కుర్రాడితో లేచి పోయింది పాపం...!! చాలాసేపటి నుంచీ గిలకశ్రీ సెల్‌ఫోన్‌లో ఇటీవల బాగా పాపులర్ అయిన ఓ లవ్‌సాంగ్‌ని వింటూ గిలగిల లాడిపోతున్నాడు. తనుకూడా తన లవర్‌మీద ఓ టైపులో పాటరాసి ఫేమస్ అయిపోవాలనే పిచ్చి బాగా ముదిరిపోయింది.

''నా ప్రేయసీ! నన్ను గిల్లిపోకుమా...
నీ వెనుకనే నన్ను నడవనీయవా...
మళ్ళీ మళ్ళీ నీరూపే వెంటాడుతోంది
నీకోసం నా మనసు పులకరించి పోతోంది
పూర్ణా... పూర్ణా!!

## మూషికవిలాపం!

మూషికాసురా!
ఏల విచారవదనుడిపై
అగుపించుచుంటివి?
ఏమనినుడి వెద గజాననా?
నేను నీ వాహనమని తెలిసీ
భూలోకవాసులు మా జాతిపై
జాలి చూపుటలేదు!
హాలికుల నేస్తములైన
ఎలుకలను యధేచ్ఛగ
వధించు చున్నారు!
చంప చిక్కకున్న మాపై 'కసి'పూని
నివసించు మా బరియలను
మన్ను పూడ్చి
హతమార్చుచుట
కడుబాధాకరముగ నున్నది!
గృహములందు బోనులు
ఉపయోగించి మావారిని
పాషాణ హృదయులై
ప్రాణములు తీయుచున్నారు!
అంతేకాదు గణపతీ...
సర్పముల కంటపడినచో
మమ్ము గుటుక్కన మింగుచున్నవి!
పిల్లికి చలగాటము
ఎలుకకు ప్రాణ సంకటమను
సామెత వుండనే వున్నది!
శునకములు సైతము
మావారిని తరిమి తరిమి
వెంటపడి వేటాడుచుండె!
మూషికములనిన అందరికీ
చులకనభావనే పార్వతీపుత్రా!
మూషికములు మనశ్శాంతితో
భువిపై సంచరించలేకున్నవి!
శాస్త్రజ్ఞులు సైతము
వారి ప్రయోగములకు
ఎలుకలనే వాడుట మీరెరుగరా?
ఇటీవల 'రాట్ కిల్' పేర

61

61 విషాహారము తయారుచేసినది
భుజించు ఎలుకలు
మృత్యువాతపడుచున్నవి!
ఈవిధముగ మా సంతతికి
తీరని హాని కలుగుచుండె!
మావారిపై ఏల ఇంతటి నిర్దయ?
నేను తమరి వాహనమునై
అనుక్షణము సేవించుచున్ననూ
ఎలుకలపై తమకు శీతకన్నే!
మావారి సంఖ్య భువిపై
రానురాను తరిగిపోవుచున్నది!
ఈ విషయమున తమరు
మౌనము వీడి మమ్ము
కాపాడి రక్షించు మార్గము
చూపకుండిన...
నేను తమరి కొలువు చాలించెద!
నా జాతివారిని సంరక్షించు
కొనుటకై భువికే గేద!
నా విలాపము అరణ్యా రోధనే
అగుట నేను రించజాల!
నా బదులు వేరొక దానిని
కుక్కనో నక్కనో
పిల్లినో... నల్లినో
తమరి వాహనము చేసుకొనుడు?
నేను వెడలుచుంటిని! నాకిక
శలవ్ లంబోదరా!!

**ఎస్.వివేకానంద**

నా పిల్లీ! పిల్లీ... పిల్లీ...!!
మ్యావ్! మ్యావ్! మ్యావ్...!!''

యమా సీరియస్‌గా కిడ్డీస్ పార్క్‌లో కూర్చొని రాసుకుంటున్న గిలకశ్రీమీదికి హఠాత్తుగా పైనుంచీ ఓ కోతి దూకింది. మీదపడి అందినచోటల్లా రక్కి, పెన్నూ కళ్ళద్దాలు పీక్కుని చక్కా వెళ్ళిపోయింది. మొహం, చేతులు, ఒళ్ళంతా ప్లాస్టర్లు వేసుకుని, మంచంమీద మూలుగుతున్న గిలకశ్రీని చూసి చిలకమ్మ వలవలా ఏడ్చింది.

అప్పుడు బయటనుంచీ వచ్చిన గిలకల ఎల్లయ్య గాయాలతో డీలాపడ్డ కొడుకుని చూసి దిగులుపడ్డాడు. ''ఎంతకాలానికి కోలుకుంటాడో ఏమిటో'' అను కుంటూ నిట్టూర్చాడు.

ఇంతలో 'తెలుగు జిలుగు' పార్టీ కార్యకర్తలు కాబోలు ''జై తెలుగు, జైజై తెలుగు...'' అని అరుచు కుంటూ వొచ్చి గిలకశ్రీ మంచంచుట్టూ నిలబడ్డారు.

'తెలుగు జిలుగు' పార్టీ నాయకుడు తూటాల్రావ్ వచ్చి మంచంమీద ఉన్న గిలకశ్రీ చెయ్యి పుచ్చుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ ''సమైక్యాంధ్ర కోసం ఎన్ని దెబ్బలు తిన్నావ్ బాబూ! తెలుగు ప్రజల ఐకమత్యం కోసం నిరాహార దీక్ష చేస్తున్న ఈ చిన్నారి తెలుగు తమ్ముడిని ఎలా కొట్టారు? పోలీసులకు ఎలా చేతులొచ్చాయి. నీలాంటి సాహసయువకులే మన తెలుగు తల్లి పరువు నిలబెట్టాలి. తెలుగు జిలుగును ధగద్ధగాయమానంగా వెలిగించాలి...!!'' అంటూ ఉద్వేగంగా ఉపన్యాసం చెబుతుండగా టపాటపా ఓ పదిమంది విలేఖర్లు ఎడా పెడా ఫోటోలు తీశారు.

మర్నాడు అన్ని ప్రముఖ దినపత్రికలలో గిలకశ్రీ ఫోటోలు ఒళ్ళంతా కట్లతో, పక్కన ఏడుస్తున్న చిలకమ్మ ఫోటోలు, ఓదారుస్తున్న తూటాల్రావ్ అండ్ పార్టీ ఫోటోలు ఘనంగా వచ్చాయి. తాటికాయలంతేసి అక్షరాలతో సమైక్యాంధ్ర కోసం నిరాహారదీక్ష చేస్తూ పోలీసుల చేతిలో లాఠీదెబ్బలు తిన్న తెలుగు తేజం, తెలుగు సింహం, తెలుగు దీపం వగైరా పేర్లతో వచ్చిన వార్తలు చదివి గిలకశ్రీ గజగజ వణికిపోయాడు.

గిలకశ్రీ గురించి 'తెలుగు జిలుగు' పార్టీ వాళ్ళకి వివరాలు చెప్పి... దండుకున్న ఐదువేలతో జిలానందం కులాసాగా బార్లో మందు కొడుతున్నాడు.ఔరా...!! ■